

నేడు శారదలో మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి-కందుకూరు

పట్టణం లోని త్యాగరాజ స్వామి గుడి వద్ద ఉన్న శారద నర్సింగ్ హోం లో ఈ నెల 7తేదీ ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రముఖ షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ గుండవరపు వెంకటేష్ తెలిపారు. వైద్య శిబిరంలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రి వార్షికోత్సవ సందర్భంగా రెడ్ క్రాస్ వారి ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఆస్పత్రి వద్దకు వచ్చి రక్తదానం చేసేందుకు సిద్ధం కావాలని కోరారు. వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

డాక్టర్ గుండవరపు వెంకటేష్

'పది'లో బాలికలదే హవా..!

పదో తరగతి ఫలితాల్లో జిల్లా రాష్ట్రంలో తొమ్మిదో స్థానంలో నిలిచింది. శనివారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ విజయవాడలో ఫలితాలు విడుదల చేశారు. రాష్ట్ర వ్యాపితంగా 72.26 శాతం ఫలితాలు రాగ, జిల్లాలో 76.61 శాతం వచ్చింది. 11 ప్రభుత్వ పాఠశాలల్లో వంద శాతం ఫలితాలు వచ్చాయి. నగరంలోని బివి నగర్ మున్సిపల్ పాఠశాలల్లో గోకుల కృష్ణ 593 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి ర్యాంకును సొంతం చేసుకున్నారు. ఫలితాల్లో బాలికలదే హవా కనిపించింది. బాలురు 73.11 శాతం ఉత్తర్ణత సాధించగా, బాలికలు 78.14 శాతం సాధించారు. 500కిపై మార్కులు 6410 మంది విద్యార్థులు సాధించి రికార్డు సృష్టించారు.

..75.61 శాతం ఉత్తీర్ణత
..11 ప్రభుత్వ పాఠశాలల్లో వందశాతం
..మున్సిపాలిటీలో మెరిసిన ముత్యం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

పదో తరగతి ఫలితాల్లో విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. 2022-23 సంవత్సరానికి జిల్లా వ్యాపితంగా 27,067 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో 20,266 మంది విద్యార్థులు విజయం సాధించారు. పరీక్షలు రాసిన వారిలో బాలురు 13587 రాయగా, అందులో 9933 మంది పాసయ్యారు. బాలికలు 13,480 మంది పరీక్షలు రాగ, అందులో 10,533 మంది పాసయ్యారు. మొత్తం 75.61 శాతం మంది విద్యార్థులు పాసయ్యారు. 24.39 శాతం మంది ఫెయిల్ అయ్యారు. ప్రభుత్వ పాఠశాలు 11 చోట్ల వంద శాతం ఫలితాలు సాధించారు. 500 పైగా మార్కులు 6410 మంది సాధించారు. 500-550 మార్కులను 4021 మంది మార్కులు సాధించారు. 551-560 మార్కులు 738 మంది సాధిం చారు. 561-570 మార్కులు 713 మంది, 571-580 మార్కులు 607 మంది, 581-590 మార్కులు 301 మంది, 590-600 మార్కులను 30 మంది విద్యార్థులు సాధించి రికార్డు సృష్టించారు.

గోకుల కృష్ణ విద్యార్థి

11 పాఠశాలల్లో వంద శాతం ఫలితాలు

పదో తరగతి ఫలితాల్లో జిల్లాలోని 11 ప్రభుత్వ పాఠశాలలు వందశాతం ఫలితాలు సాధించాయి. ఉదయగిరి మండలం, గండిపాళెం ఎపి రెసిడెన్షియల్ స్కూల్, లింగసముద్రం మండలం, పెదపవని ఎపి రెసిడెన్షియల్, సైదాపురం మండలం, కలిచేడు ప్రభుత్వపాఠశాల, వలేటివారిపాళెం మండలం, శేఖవరం ప్రభుత్వ పాఠశాల, లింగసముద్రం మండలం, విఆర్ కోట ప్రభుత్వ పాఠశాల, కలిగిరి మండలం, కుమ్మరకొండూరు ప్రభుత్వ పాఠశాల, దుత్తలూరు మండలం, రాజవారిపాళెం ప్రభుత్వ పాఠశాల, మర్రిపాడు మండలం చిలకపాడు ప్రభుత్వ పాఠశాల, ఎఎస్‌పేట మండలం, చిరమన ప్రభుత్వ పాఠశాల, అనంతసాగరం మండలం, వెంగంపల్లి ప్రభుత్వ పాఠశాల, టిపి గూడూరు మండలం, చిన్నచెరుకూరు ప్రభుత్వ పాఠశాలల్లో వందశాతం ఫలితాలు సాధించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులను డిఇఒ అభినందించారు.

మున్సిపల్‌లో ముత్యం..593 మార్కులు..!

ప్రభుత్వ పాఠశాలలు ప్రయివేటుకు ఏ మాత్రమూ తక్కువ కాదంటూ మరోసారి నగరంలోని బివి నగర్ మున్సిపల్ పాఠశాల విద్యార్థులు నిరూపించారు.గత పదేళ్ల నుంచి సాగుతోన్న రికార్డులను మళ్లీ బద్దలు కొట్టారు. పదో తరగతి ఫలితాల్లో గోకుల కృష్ణ ఏకంగా 600 మార్కులకు 593 మార్కులు సాధించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కృషి ఫలితంగా ఇలాంటి రిజల్ట్ వచ్చిందని ప్రధానో పాధ్యాయులు విజయభాస్కర్ తెలిపారు. అందరికి శుభాకాంక్షలు తెలిపారు.

పిడుగుపాటుకు వ్యక్తి మృతి

ప్రజాశక్తి-పొదలకూరు: నెల్లూరు జిల్లా పొదలకూరు మండలంలోని నావూరు గ్రామంలో పిడుగుపాటుకు గురై వ్యక్తి మతి చెందాడు. ఈసంఘటన శనివారం చోటుచేసు కుంది.స్థానికుల సమాచారం మేరకు.. గ్రామానికి చెందిన అబ్బూరి రమేష్ పశువులు మేపుతుండగా మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఉరుములతో కూడిన వర్షం పడింది. అక్కడే పశువులు వద్ద ఉన్న రమేష్‌పై పిడుగు పడింది. దాంతో రమేష్ అక్కడికక్కడే మతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు రెండు గంటల సమయంలో అధికారులకు సమాచారం అందించినా అధికారుల్లో చలనం లేదని గ్రామస్తులు తెలిపారు. కనీసం రాత్రి పొద్దుపోయే వరకు మతదేహాన్ని అక్కడ నుంచి తొలగించలేదని గ్రామస్తులు తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించే ఉద్దేశంతో డ్రంక్ అండ్ డ్రైవ్ పై ప్రత్యేక దష్టి సారిస్తున్నట్లు కష్ణపట్నం సిఐ కె. వేమారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ కేంద్ర మోటారు వాహనాల చట్టం 1988 ప్రకారం 'డ్రంక్ అండ్ డ్రైవ్' నేరమని తెలిపారు. దాంతో మద్యం సేవించి వాహనం నడిపిన వారు శిక్షార్హులని స్పష్టం చేశారు. అంతేకాకుండా మద్యం సేవించి వాహనాన్ని నడపడాన్ని ఒక తీవ్రమైన ట్రాఫిక్ ఉల్లం ఘనగా పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపితే నియంత్రణ కోల్పోయి వాహనాన్ని అడ్డగోలు గా నడపడమే కాకుండా, ప్రజల ఆస్తి, ప్రాణ నష్టాలకు కారణ మవుతాడని చెప్పారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం నేరమని ఎన్నిసార్లు హెచ్చరించినా మందుబాబుల తీరు ఏమాత్రం మారడం లేదని తెలిపారు.

'చంద్రబాబువి కుట్ర రాజకీయాలు'

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

చంద్రబాబునాయుడు అకాల వర్షాలనూ కుట్ర రాజకీయాలు చేస్తున్నారని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి విమర్శించారు. శనివారం ఆపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నీతి, నిజాయతీ, కనీస విలువలు లేని చంద్రబాబు అకాల వర్షాలతో దెబ్బతిన్న రైతులను రెచ్చగొట్టాలని ప్రయత్నించి అభాసుపాలయ్యారన్నారు. .చంద్రబాబు నాయుడు నోరు తెరిస్తే అబద్ధాలే.. రైతులు మాత్రం డబ్బులు తీసుకొని అబద్ధాలు చెప్పలేకపోతున్నారన్నారు. టిడిపికి చెందిన ఓ సానుభూతిపరుని చేత అబద్ధం చెప్పించాలని చంద్రబాబు చూశాడని, కానీ లబ్ధి పొందిన ఆయన నిజం చెప్పారన్నారు. 2022-23 రబీ సీజన్‌లో ఉచిత పంటల బీమా వివరాలు జీ.ఓ.నెం. 66,77లు జారీ చేశామన్నారు. .చంద్రబాబుకు జ్ఞాపక శక్తి ఉండదు కాబట్టే నోటికి ఏది వచ్చినట్లు అది మాట్లాడి వెళ్లిపోతున్నారని విమర్శించారు. . బీమా విషయంలో రైతులు చెల్లించాల్సి మొత్తాన్ని మా ప్రభుత్వమే చెల్లిస్తుందని, ఇది ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఘనత అన్నారు. తన పర్యటన సందర్భంగా రైతు చెప్పిన నిజాలతో చంద్రబాబు అక్కడ నుంచి పరారయ్యారన్నారు. . చంద్రబాబు అనుకున్నట్లు రైతు చెప్పకపోవడంతో చంద్రబాబు అబద్ధాల కోరు అని తేలిపోయిందన్నారు..బస్తా ధాన్యానికి 600 నష్టపోతున్నారని చంద్రబాబు అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారన్నారు. రైతాంగం పట్ల, ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను కేంద్ర ప్రభుత్వం ప్రశంసిస్తుంది..

మాట్లాడుతున్న మంత్రి కాకాణి

వికలాంగుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు కోవూరు రోడ్‌లోని స్వర్ణ స్వయంకషి మానసిక వికలాంగుల పాఠశాలలో 2023-2024 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ ఎస్ సుబ్బారెడ్డి తెలిపారు. ఐదు నుంచి 23 ఏళ్ల వయసు కలిగి తెలివి లేని మానసిక దివ్యాంగులు, పుట్టుకతో మాటలు రాని వారు, సొంతగా పనులు చేసుకోలేని పరిస్థితుల్లో ఉన్న చిన్నారులకు ఈ పాఠశాలలో ప్రత్యేక విద్యతోపాటు మాటలు నేర్పిస్తామన్నారు. పాఠశాలలో 20 మంది విద్యార్థులకు హాస్టల్ వసతి ఉన్నట్లు చెప్పారు. కందుకూరు పట్టణం, పరిసర ప్రాంతాల నుంచి వచ్చే దివ్యాంగులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన వారు వచ్చే నెల 30వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. నెల్లూరు ,ప్రకాశం జిల్లాల వారికి ఈ అవకాశం ఉంటుందన్నారు. పాఠశాలలో చదువుకునే వారికి జగనన్న అమ్మఒడి కూడా వర్తిస్తుందని తెలిపారు. పూర్తి వివరాలకు 9492119828 నెంబర్కు సంప్రదించాలని కోరారు.

జడ్జిల క్వార్టర్స్‌కు భూమి పూజ

హైకోర్టు చీఫ్ జస్టిస్ వర్చువల్‌గా హాజరు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

జిల్లా న్యాయమూర్తుల నూతన నివాస భవన సముదాయ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. శనివారం ఉదయం నగరంలోని దర్గామిట్టలోని న్యాయ మూర్తుల నివాస భవన సముదాయ నిర్మాణాలకు కేటాయించిన స్థలంలో శంకుస్థాపన కార్యక్రమాన్ని హైకోర్టు న్యాయమూర్తి డి.రమేష్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుమారి యామిని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత గౌరవ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా వర్చువల్‌గా శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు జిల్లా కోర్టు న్యాయమూర్తులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. త్వరితగతిన ఈ భవనాలు నిర్మించి అందు బాటు లోకి తీసుకు రావాలని సూచించారు. కేసుల పెండింగ్ పై ప్రత్యేక దష్టి సారించి సకాలంలో పరిష్కరించాలని సూచించారు. అనంతరం నిర్వహించిన సభను హైకోర్టు న్యాయమూర్తి రమేష్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుమారి యామిని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండేళ్ల క్రితం జిల్లా కోర్టులో నూతన భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేసామని, అవి త్వరలోనే నిర్మాణాలు పూర్తిచేసుకుని ప్రారంభోత్సవానికి సిద్ధం కానున్నాయని చెప్పారు. న్యాయ మూర్తుల నివాస భవన సముదాయాన్ని కూడా వీలైనంత త్వరలో నాణ్యత ప్రమాణాలతో నిర్మి ంచి అందుబాటులో తీసుకొచ్చే ందుకు కషి చేస్తున్నామన్నారు.. తొలుత కార్యక్రమానికి విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి రమేష్‌కు న్యాయ మూర్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం హైకోర్టు న్యాయ మూర్తి రమేష్ దంపతులను న్యాయమూర్తులు ఘనంగా సత్కరించి మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఉమామహేశ్వర్, స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ చంద్రశేఖర్ రెడ్డి, బార్ అసోసియేషన్ జాయింట్ సెక్ర టరీ అన్వర్ బాషా, న్యాయ మూర్తులు, బార్ అసోసియేషన్ సభ్యులు, జిల్లా కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

దేవాలయానికి విరాళం

ప్రజాశక్తి-కందుకూరు: శ్రీ అంకమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారి పాదాల చెంత ఉంచే సువర్ణ యంత్రానికి శనివారం మాదాల కోటేశ్వరరావు భార్య ఇందిర, కుమారుడు రమేష్ కుమార్ కోడలు హరణి రెండు గ్రాములు సువర్ణ యంత్రానికి రూ.12500లు విరాళంగా ఇచ్చారు. మరికొందరు విరాళాలు అందజేశారు.



విరాళం అందజేస్తున్న దాత

ఫీల్డ్ అసిస్టెంట్ చేతివాటం

ప్రజాశక్తి -గుడ్లూరు

మండలంలోని చిన్నలాట వరపి పంచాయతీ పరిధిలోని నాలుగు గ్రామాలకి ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ రికార్డులను తారుమారు చేసి కూలి డబ్బులు స్వాహ చేసినట్లు ఆర్సి అగ్రహారానికి చెందిన వారు తెలియజేశారు. . చదువురాని అమాయక కూలీలకు చెందిన బ్యాంక్ అకౌంట్లలోని నగదును డ్రా చేసుకుని స్వాహ చేసినట్లు వారు ఆరోపించారు. ఈ అవినీతి అక్రమాలపై ఉన్నతాధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

ఘనంగా లక్ష్మీనృసింహ స్వామి జయంతి

ప్రజాశక్తి-వలేటివారిపాలెం: మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనృసింహ స్వామి జయంతి వేడుకలు శుక్ర, శనివారాల్లో ఘనంగా జరిగాయి. శనివారం వేకువజాము నుంచే భక్తులు అధికసంఖ్యలో కొండపైకి తరలివచ్చారు. సుమారు 50 వేల మందికి పైగా స్వామివారి దర్శనానికి వచ్చి ఉంటారనే అంచనా వుంది. భక్తులకు ఎండ తాకిడి లేకుండా టెంట్లు వేయించారు. మంచినీరు, మజ్జిగ దాతల సహకారంతో పంపిణీ చేశారు. పది గంటల తరువాత నుంచే అన్నదానం ప్రారంభించారు. స్వచ్ఛందంగా పలువురు సేవకులు భక్తులకు సేవలు చేశారు. స్వామివారిని ఎంఎల్‌సి తూమాటి మాధవరావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అదేవిధంగా టిడిపి నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ తన బృందంతో వచ్చారు. ఇంకా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు. ట్రాఫిక్‌ను పూర్తిసా యిలో కంట్రోల్ చేయడంలో సఫలీకృతుల య్యారు. డిఎస్పీతో పాటు సిఐలు, ఎస్ఐలు, సిబ్బందితో బందోబస్తు జరిగింది. భక్తులకు అవసరమైన సేవలన్నీ కొనసాగించినట్లు కార్యనిర్వహణాధికారి కెబి శ్రీనివాసరావు తెలిపారు. భక్తుల నుంచి వివిధ రూపాల్లో ఆదాయం రూ. 17,79,351 లక్షలు ఆదాయం లభించింది.

ఉచిత ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి -కందుకూరు: ఆర్‌టిఐ యాక్ట్ 2009లోని 12 (1) సెక్షన్-సి ననుసరించి, ఉచిత నిర్బంధ విద్యలో భాగంగా 2023-24 విద్యా సంవత్సరం నుంచి అన్ని ప్రయివేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 1వ తరగతిలో ఉచిత ప్రవేశాలు కల్పించాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించిదని మండల విద్యాశాఖ అధికారి ఎస్‌వి నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం ననుసరించి ప్రయివేట్ పాఠశాలల్లో 25శాతం ఉచిత ప్రవేశాలకు జూన్ నెల 1తేది నాటికి 5 సంవత్సరాలు వయస్సు నిండిన అభ్యర్థులు 1వ తరగతిలో ప్రవేశానికి అర్హులని తెలిపారు. విద్యార్థులు రెండవ విడత అప్లికేషన్స్ 15వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు ఈ సీట్లు రిజర్వ్ చేయబడినవని తెలిపారు. ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకు దరఖాస్తులు పరిశీలన చేయడం జరుగుతుందన్నారు. 22వ తేదీన లాటరీ ద్వారా ఫలితాలు ఉంటాయని, 24వ తేదీ నుంచి 28వ తేదీ వరకు సంబంధిత ప్రయివేటు స్కూళ్లకు ఎంపికైన విద్యార్థుల ప్రవేశాలు దఖలుపరుస్తామని పేర్కొన్నారు.

'పది'లో మెరిసిన విద్యార్థులు

సైదాపురం

మండలంలో 10వ తరగతి పరీక్షల్లో, 9జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో 221మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. వారిలో 130 మంది ఉత్తిర్ణులయ్యారని మండల విద్యాశాఖాధికారి దయాకర్ తెలిపారు. సైదాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 75మందికి గాను 26మంది, తురిమెర్లలో 9మందికి గాను 8మంది ఊటుకూరు లో 43మందికి 22మంది, మర్లపుడిలో 18మందికి 12మంది, అనంతమడుగు 8మందికి 3గ్గురు,చగణం 20మందికి,9మంది, గిద్దలూరులో 33 మందికి 27మంది, కలిచేడు 10మందికి 10మంది, తలుపురు 5మందికి 3ఉత్తీర్ణులయ్యారు.

వెంకటాచలం 72శాతం

మండలంలో పదవ తరగతి ఫలితాలలో 72 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ వి పార్థసారథి తెలిపారు. మండలంలోని ఎనిమిది ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మూడు రెసిడెన్షియల్ పాఠశాలలతో కలిపి తెలుగు మీడియం ఇంగ్లీష్ మీడియం మొత్తం5 62మంది విద్యార్థులకు గాను 366 మంది ఉత్తీర్ణత సాధించారు. మొదటి స్థానంలో కసుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి జె. విష్ణువర్ధన్ 568 మార్కులు సాధించారు. ద్వితీయ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సర్వేపల్లి విద్యార్థిని చల్లా జాహ్నవి 567 మార్కులు సాధించినది. స్థానంలో మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ బాలిక ఉన్నత పాఠశాలలో ఎం పూజిత 566 మార్కులు సాధించింది.అయా పాఠశాలల ఉపాధ్యాయులను విద్యార్థులను తల్లిదండ్రులల ఆయన అభినందించారు.





రాపూరు

పట్టణంలోని జీపీ నరసింహం ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఉత్తమ ఫలితాలు సాధించి ముందంజలో నిలిచింది.శనివారం విడుదలైన 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో ఎస్.కె యాస్మిన్ 576, ఎస్.డి సుమయ 576 మార్కులు సాధించారు.ఉత్తమ ఫలితాలు సాధించడంలో జీపీ నరసింహం ఇంగ్లీష్ మీడియం పాఠశాలకే సాధ్యం అన్న నిజాన్ని జీపీ నరసింహం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు రుజువు చేశారు.18 మంది విద్యార్థులు 400కి పైబడి మార్కులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ బొలిగర్ల శివ కుమార్,ప్రధానోపాధ్యాయులు బిల్లు చెంచురత్న ప్రసాద్ తెలిపారు. పదిలో చిన్నచెరుకూరు నూరు శాతం..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

పదో తరగతి ఫలితాలు విడుదల అయ్యాయి. ఈ మేరకు మండల వి ద్యాశాఖ అధికారి సన్నపురెడ్డి వేణుగోపాల్ రెడ్డి శనివారం ఫలితాలను విడుదల చేశారు. పదో తరగతి ఫలితాల్లో చిన్న చెరుకూరు హై స్కూల్ నుంచి బాలురు 5, బాలికలు 7 మంది పరీక్షలకు హాజరుకాగా నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. చెన్నపల్లెపాలెం హై స్కూల్ నుంచి 65 మంది బాలురు, 50 మంది బాలికలకుగాను 53 మందితో 46 శాతం, ఈదూరు నుంచి 61 మందికి గాను 28 మంది (46 శాతం), తోటపల్లిగూడూరు హైస్కూల్ నుంచి 79 మందికి గాను 29 మంది (37 శాతం), వరిగొండ హైస్కూల్ నుంచి 30 మందికి గాను 22 మంది (73 శాతం,), కోడూరు బాలికల గురుకు లం నుంచి 76 మందికి గాను 66 మంది (87 శాతం) విద్యా ర్థులు పాస్ అయ్యారు. ఈ మే రకు 373 విద్యార్థులకు గాను 210 మందితో 56 శాతం ఉత్తీ ర్ణత సాధించింది.మండలంలో చెన్నపల్లెపాలెం హై స్కూల్ నుంచి ఇ. కీర్తన 567 మార్కులు సాధించి టాపర్ గా నిలవగా, ద్వితీయ శ్రేణిలో ఈ దూరు హైస్కూల్ నుంచి జి. గ గన్, చెన్నపల్లెపాలెం హైస్కూల్ నుంచి పీ. మానస 542 మా ర్కులతో త్రితీయ శ్రేణిని సాధిం చినట్లు ఎంఇఓ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.

ఉపాధ్యాయులతో విద్యార్థులు

ఎస్‌విఆర్ హైస్కూల్ ప్రతిభ

నెల్లూరు

నెల్లూరు నగరంలోని స్థానిక జాకీర్ హుస్సేన్ నగర్, ఎస్.వి.ఆర్ హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులు పి.నిత్య పద్మప్రియ -586, వి.రామ్ చరణ్ రెడ్డి- 579 , ఎం. పెంచల గౌతమి-575 మార్కులతో అత్యధిక ఉత్తీర్ణత సాధించారు. 9 మంది విద్యార్థులు 550 పైన, 18 మంది విద్యార్థులు 500 మార్కులు పైగా సాధించారు. మ్యాథ్స్, సైన్స్ లో 100 మార్కులు, సోషల్ లో 99 తెలుగులో 98, ఇంగ్లీషు, హిందీలో వందకి 97 మార్కులు సబ్జెక్టుల వారీగా గరిష్ఠంగా సాధించారన్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ అందే శ్రీనివాసులు, ప్రిన్సిపల్ రమేష్ బాబు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.



ఉపాధ్యాయులతో విద్యార్థులు

శ్రీ నేతాజీ విద్యార్థుల ఘనవిజయం..

శ్రీ నేతాజీ పైలట్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు ఎం. పూజిత 588/600 జి.శ్రీలక్ష్మి 586/600, జె.వెంకట క్రాంతి 580/600 వంటి మార్కులతో ఘన విజయం సాధించారు. అంతేకాకుండా 40 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కు సాధించారు ఇంతటి ఘన విజయం సాధించిన చిన్నారులను పాఠశాల కరస్పాండెంట్ విద్యారత్నం ఎం.వి నేతాజీ సుబ్బారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

శ్రీ సాయి శ్రీనివాస ప్రతిభ

ప్రజాశక్తి-లింగసముద్రం

లింగసముద్రంలో శ్రీ సాయిశ్రీనివాస ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించారని ప్రధానో పాధ్యాయుల ఉమ్మడిశెట్టి శ్రీనివాసులు తెలిపారు. మన్నెం యశశ్విని 566 మా ర్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచిం దని చెప్పారు.పాఠశాల నుండి 33 మంది పరీక్షలు రాయగా 33 మంది ఉత్తీర్ణత సాధించారని చెప్పారు.13 విద్యార్థులు 500 పైనా మార్కులు సాధించారని తెలిపారు.

ప్రజాశక్తి - లింగసముద్రం

పదవ తరగతి పరీక్ష ఫలితాలల్లో లింగసముద్రం మండలంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మంచి ఫలితాలను సాధిం చారు. లింగస ముద్రంలోని కమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ల్లో104 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 93 మంది పాసయ్యారని

కె.సూర్యప్రకాశ్‌రావు చెప్పారు.మక్కెన సాయి యశ్వంత్ 553 సాధించారని, దేవూరి భరద్వాజ్ 550మార్కులు,ఉమ్మడిశెట్టి హన్సిక 549మార్కులు సాధించారని తెలిపారు. 20 మంది విద్యార్థులకు 500 పైనా మార్కులు వచ్చాయని తెలిపారు. పెదపవని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 67 మందికి గాను 64 మంది పాసై య్యారని హెచ్‌ఎం యు,మాధవరావు చెప్పారు.మన్వేష్ 577 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు.బి.అశ్విత 561 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారని చెప్పారు. మొగిలిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 18 పరీక్షలు రాయగా 16మంది ఉత్తీర్ణత సాధించారని హెచ్‌ఎం ఎ.ఉమామ హేశ్వర రావు చెప్పారు.యు.మనోజ్ఞ 522 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారని,బి.సాహిత్యా 506 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచినట్లు తెలిపారు.విఆర్ కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 26 మంది పరీక్షలు రాయగా 26 మంది పాస్సైయ్యారని జి.సౌమ్య 569 మార్కులతో మొదటి స్థానం,సిహెచ్.హన్సిక 563 మార్కులతో ద్వితీయ స్థానం,వివి.పావని 550 మార్కులతో తృతీయ స్థానం సాధించినట్లు హెచ్‌ఎం ఇందిర చెప్పారు.14 మంది విద్యార్థులు 500 పైన మార్కులు సాధించారని తెలిపారు.పెదపవని గురుకుల పాఠశాలల్లో 80మంది పరీక్షలు రాయగా 80 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ చెప్పారు.ఎం.చక్రిత 574 మార్కులతో మొదటి స్థానం,పి.శ్రావణి 573 మార్కులతో ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు.

ప్రజాశక్తి-గుడ్లూరు

మండలంలో ప్రయివేటు పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో కంటే పైచేయిగా ఉంది. స్థానిక శ్రీ చైతన్య హై స్కూల్లో పదోతరగతి చదివిన ఎస్కే షబానా 577 మార్కులు సాధించి మండలంలోని ప్రథమ స్థానంలో నిలిచింది. అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో చదివిన విద్యార్థిని విద్యార్థుల్లో బాలికలదే ఉత్తీర్ణత శాతం ఎక్కువగా ఉంది.శ్రీ చైతన్య హై స్కూల్లో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులకు పాఠశాల సిబ్బంది మిఠాయిలు పంచి అభినందించారు.

మాచవరం పాఠశాల

ప్రజాశక్తి -కందుకూరు

మండలంలోని మాచవరం జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు ఎంఎస్ నారాయణ 567, కోర్సుపాటి జస్మిత567, లింగారెడ్డి లాలిత్య565 మార్కులు పదో తరగతిలో సాధించారు. మంచి మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను హెచ్‌ఎం జి మాల్యాద్రి, ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల విజయకేతనం

అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-కందుకూరు

పట్టణంలోని పామూరు రోడ్డులోని బిఆర్ ఆక్స్‌ఫర్డ్ ఒలింపియాడ్ స్కూల్ విద్యార్థులు ఎస్ఎస్‌సి ఫలితాలలో సత్తా చాటారని పాఠశాల చైర్మన్ ఉన్నం భాస్కర రావు తెలిపారు. ఎ.విష్ణు ప్రియ 593/560 మార్కులతో కందుకూరు టౌన్ 1ఫస్ట్, స్టేట్ 5వ ర్యాంకు సాధించింది. దీంతోపాటు 587 ముగ్గురు, 580కి పైగా 11 మంది విద్యార్థులు, 550కి పైగా 73 మంది, 500కి పైగా 130 మంది (180/180) 100శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడుతూ ఉన్నతమైన ప్రణాళికలతో నిరంతర సాధన ద్వారా విజయాలను సాధించ వచ్చని తెలిపారు. ఈ విజయాలకు కారకులైన ఉపాధ్యాయులను, విద్యార్థిని, విద్యార్థులను, తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జి. బాల భాస్కరరావు, విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, కళాశాల డైరెక్టర్ బెజవాడ నరేంద్రబాబు, పాఠశాల ప్రిన్సిపాల్స్ రామారావు, మల్లికార్జున, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ

575 మార్కులతో పోకూరు ప్రథమస్థానం

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

మండలంలో వలేటివారిపాలెం, పోకూరు, శాఖవరం, నలదలపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఆదర్శ, కెజిబివి పాఠశాలలతో పాటు ప్రైవేటు రంగంలో సాయిసిద్దార్థ ఉన్నత పాఠశాలలున్నాయి. ఆయా పాఠశాలల్లో పదో తరగతిలో 353 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 282 మంది పాసయ్యారు. మొత్తంగా 80 శాతం మంది పాసైనట్లు ఎంఇఒ రవికుమార్ శనివారం తెలిపారు. నలదలపూరులో నవులూరి అక్షయ 558, కోటు గోపిక 553, వై గోవర్ధన్ 507, పోకూరులో పి పద్మజ 575, పి లక్ష్మీరూప 544, వై అక్షయ, జడ కుమార్ 511, శాఖవరంలో వై శ్రీకాంత్ 529, బి దినేష్ 509, జి దిలీప్ 482, వలేటివారిపాలెంలో ఐశ్వర్య 548, ఆర్ నాగసూర్య 522, పి లక్ష్మీదినేష్ 520, ఆదర్శ పాఠశాలలో పెగడ మహాలక్ష్మి 554, జె నిఖిల్ 551, ఐ కిరణ్‌చంద్ర 540, కెజిబివిలో ఎం అమృత 509, ఆర్ నవ్య 505, ఎ మాధురి 485 మార్కులతో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వలేటివారిపాలెం హైస్కూలులో 91 మందికి 47 మంది మాత్రమే పాసై, 51 శాతంతో నిలిచింది. శాఖవరంలో 16 మంది విద్యార్థులకు నూరుశాతం పాసైనట్లు ప్రధానోపాధ్యాయులు డిఎస్‌కెవి ప్రసాదరావు తెలిపారు. పోకూరు జడ్పీహైస్కూలులో పెరుగు పద్మజ 575 మార్కులతో మండల స్థాయిలోనే ప్రభుత్వ పాఠశాలల స్థాయిలో ప్రథమస్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా విద్యార్థినిని హెచ్‌ఎం పద్మజ, ఎంఇఒ రవికుమార్, ఎంపిడిఒ రఫీక్‌అహ్మద్ అభినందించారు. ఇంకా వివిపాలెం హెచ్‌ఎం కమలకుమార్, కెజిబివి ప్రత్యేకాధికారిణి జాగర్లమూడి గోవర్ధిని విద్యార్థులను అభినందించారు.

సాయిసిద్దార్థలో నూరు శాతం ఫలితాలు

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

మండలంలోని పోకూరులో ఉన్న సాయిసిద్దార్థ ప్రైవేటు ఉన్నత పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్షా ఫలితాలలో నూరుశాతం సాధించారు. 60 మంది పరీక్షకు హాజరయ్యారు. మండల స్థాయిలో ప్రథమస్థానంలో ఎస్ మహాలక్ష్మి, బి తేజస్వినిలు 582 మార్కులతో నిలిచారు. ద్వితీయస్థానంలో చెరుకూరి మణిమనోజ్ఞ 579, తృతీయస్థానంలో పి మురళి 577 మార్కులతో నిలిచినట్లు పాఠశాల కరస్పాండెంట్ తాటికొండ మాధవరావు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను కరస్పాండెంట్‌తో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

'జలజీవన్ మిషన్‌'పై అవగాహన

ప్రజాశక్తి-అల్లూరు : స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న జలజీవన్ మిషన్‌పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ శ్రీదేవి మాట్లాడుతూ పథకం తీరుతెన్నులపై సమీక్షించారు. జలజీవన్ మిషన్ కోఆర్డినేటర్ శర్మ, ఎంపిటిసి దర్శిగుంట శోభా మాట్లాడారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి పెంచలవీరేంద్ర, సర్పంచులు, తదితరులున్నారు.

60వ సారి 'కండ్లగుంట' రక్తదానం

ప్రజాశక్తి-కావలి : సోమశిల ప్రాజెక్ట్ మాజీ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ కండ్లగుంట మధు బాబు నాయుడు శనివారం స్థానిక రెడ్‌క్రాస్ రక్తనిధిలో 60వ సారి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మధుబాబు నాయుడు మాట్లాడుతూ రక్తదానం చేయడం ప్రతియువకుడు, యువతులు అలవాటు చేసుకోవాలన్నారు. ప్రమాదాలు ఎక్కువైనందు వల్ల బ్లడ్ బ్యాంకులో రక్త కొరత ఎక్కువ ఉంటుందన్నారు. కాలేజీల యాజమాన్యం సినీ హీరోల అభిమాన సంఘాలు స్వచ్ఛంద సంస్థలు రక్తదాన అవశ్యకత తెలిపి క్యాంప్‌లు ఏర్పాటు చేసి, రక్త దానాలను ప్రోత్సహించాలని తెలియజేశారు.

డాక్టర్ ప్రభాకర్ నాయుడును కలిసిన మాలేపాటి

ప్రజాశక్తి-కావలి : మాజీ మున్సిపల్ చైర్మన్, టిడిపి నాయకులు డాక్టర్ ఎస్ ప్రభాకర్ నాయుడును శనివారం కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు వారి వైద్యశాలలో కలిశారు. పార్టీ కార్యకలాపాలపై కాసేపు సుదీర్ఘంగా చర్చించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కావలి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి చేయాల్సిన కార్యాచరణపై ప్రణాళికలు రూపొందించారు. పట్టణ ఉపాధ్యక్షులు కిషోర్ బాబు ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ ఇబ్రహీంపేట ఎంకె ఫంక్షన్ హాల్‌లో బివిఆర్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఉచిత ఒడుగుల వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బోగోలు మండల వైసిపి కన్వీనర్ మద్దిపోయిన వీర రఘు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మేకల శ్రీనివాసులు, కొండ బిట్రగుంట, సీనియర్ ఫుట్‌బాల్ ప్లేయర్ నవీన్, ఆర్‌టిసి కార్మిక నాయకులు మాబేగ్, సుధీర్, డక్కీర్ల శ్రీధర్, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ అహ్మద్, ముత్తర్, శ్రీకాంత్, ఖలీల్, అలీమ్ తదితరులు పాల్గొన్నారు.

కొలతల ప్రకారం పని చేయించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉపాధి హామీ పనులు చేసే కూలీలకు కొలతల ప్రకారం పనిని కల్పించి పెంచిన కూలి గిట్టుబాటు అయ్యేలా చూడాలని ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని కొండయ్యపాలెం గ్రామపంచాయతీ వెంకటరావు పల్లిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో టిఎ మనోజ్, ఫీల్డ్ అసిస్టెంట్ ఉన్నిమిండల గురవయ్య కూలీలు పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి-కొడవలూరు : కొడవలూరులోని గ్రంథాలయంలో సోమవారం నుంచి విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరం ప్రారంభిస్తున్నట్లు లైబ్రేరియన్ కే.రాజేశ్వరి శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరం జూన్ 11వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

'లోకోస్'లో వివరాలు నమోదు చేయాలి

ప్రజాశక్తి-కొడవలూరు : పొదుపు గ్రూపుల సభ్యుల వివరాలను లోకోస్ యాప్లో సమగ్రంగా నమోదు చేయాలని రిసోర్స్ పర్సన్ కె.ఉదయ్‌కుమార్ సూచించారు. వైఎస్ఆర్ క్రాంతిపథం కార్యాలయంలో పొదుపు సభ్యులకు యాప్‌పై శనివారం శిక్షణ నిర్వహించారు. ఎపిఎం ఎస్.రుక్మిణి, సంఘ మిత్ర అధ్యక్ష, కార్యదర్శులు కోటేశ్వరమ్మ, సుశీల, కోశాధికారి ప్రవీణ, సీసీలు మమత, శోభ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

సామాన్యుడి సంక్షేమమే సిఎం లక్ష్యం

ప్రజాశక్తి-మర్రిపాడు

రాష్ట్రంలోని ప్రతి సామాన్యుడి సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని అల్లంపాడు సచివాలయం పరిధిలోని నన్నువారిపల్లి, భూరఫర్ గ్రామంలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి వారికి ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ సంక్షేమ లబ్ధి కరపత్రాలను వివరించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు ఆయనకు పలు సమస్యలను విన్నవించారు. తమ గ్రామంలో రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని ఆయన దృష్టికి తీసుకురావడంతో వాటిని పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. పింఛను, రైతు భరోసా, పక్కాగృహాలకు సంబంధించి కొందరు లబ్ధిదారులు ఆయనకు తెలియ జేయడంతో వెంటనే ఆయా అధికారులు సమస్యలకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు సమస్యలు తెలుపుతుంటే ప్రతీది నమోదు చేసుకుని పరిష్కరించి మళ్లీ వాళ్లకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. ప్రతిఒక్కరూ ఆ విధంగా పనిచేయాలని సూచించారు. సచివాలయంలో ఫిర్యాదు అందిన వెంటనే నిర్ణీత వ్యవధిలో సమస్యను పరిష్కరించేలా మండలస్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది దృష్టి సారించాలని సూచించారు. గ్రామంలో బోరు మంజూరు చేయాలని కోరడంతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సన్నువారిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, అధికారులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ప్రతి ఒక్కరికీ ఉపయోగపడేలా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. భూరఫర్ ఎస్‌సి కాలనీలో పర్యటించిన ఎంఎల్‌ఎకు వాటర్ ప్లాంట్ కావాలని విన్నవించారు. స్పందించిన ఆయన ప్రతిపాదనలు సిద్ధం చేసి మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సుబ్బిరెడ్డి, మాజీ కన్వీనర్ శ్రీనివాసులు నాయుడు, జెసిఎస్ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, అల్లంపాడు సచివాలయం కన్వీనర్ ఎస్ కె మౌలాలి, మాజీ మండలాధ్యక్షుడు కొంకటి శ్రీనివాసులు ఎపిలికంట, సర్పంచులు హరిబాబు నరసింహారావు, నారాయణరెడ్డి, నాయకులు ప్రతాపరెడ్డి, రామకృష్ణారెడ్డి, మీరావలి, లక్ష్మిరెడ్డి, రసం రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, రవీంద్రబాబు, శేఖర్ రెడ్డి, అన్నవరపు నారాయణరెడ్డి, ఒంగోలు బాలకృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, మాజీ ఎంపిటిసి ఓబుల్ రెడ్డి, పలు శాఖల అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ విక్రమ్‌రెడ్డి

యార్డ్ ఏర్పాటు చేయాలని వినతి

ప్రజాశక్తి-ఉదయగిరి

పసుపు కొనుగోలు యార్డును ఏర్పాటు చేయాలని మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్ రెడ్డికి ఏపి రైతు సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. శనివారం మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలోని తమ నివాసంలో ఆయనను కలిసి ఉదయగిరిలో పసుపు యార్డు ప్రారంభించి ఈ ప్రాంత పసుపు రైతులను ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. అధిక వర్షంతో అప్పులతో పండించిన పసుపు పంట చేతికి వచ్చి కొనుగోలుకు సిద్ధంగా ఉందని వెంటనే యార్డును ప్రారంభించాలని రైతులను ఆదుకోవాలని కోరి ఆయనకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కోటాలపల్లి సొసైటీ అధ్యక్షులు కల్లూరి రమణారెడ్డి, దేవస్థాన శ్రీనివాసులు రెడ్డి, కొండా రమణారెడ్డి, చెంచురామిరెడ్డి, ఏ వెంకటేశ్వర రెడ్డి, షేక్ ఫరీద్, బండి రమణయ్య, మాల రమణారెడ్డి, వెంకట్రామిరెడ్డి, సుబ్బారెడ్డి, ఎ.రామిరెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మాజీఎంపి మేకపాటికి వినతిపత్రం ఇస్తున్న రైతులు

ఇన్‌ఛార్జి కమిషనర్‌గా బి.నాగేశ్వరరావు

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : ఆత్మకూరు ఇన్‌ఛార్జి మున్సిపల్ కమిషనర్‌గా బల్లి నాగేశ్వరరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. మున్సిపల్ చైర్ పర్సన్ గోపారం వెంకటరమణమ్మ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇక్కడ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న ఎం.రమేష్ బాబు సెలవుల్లో ఉండడంతో బి.నాగేశ్వరరావు కమిషనర్‌ను ఆత్మకూరు ఇన్‌ఛార్జి కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. నెల్లూరు కార్పొరేషన్‌లో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న నాగేశ్వరావు ప్రభుత్వం ఇక్కడికి ఇన్‌ఛార్జి కమిషనర్‌గా బదిలీ చేశారు. వైసిపి నాయకులు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది ఆయనను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ ప్రసాద్, ఆర్ఐ ఖాసీం, సిబ్బంది, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వికలాంగులను ఆదుకోండి..

ప్రజాశక్తి-బిట్రగుంట

వికలాంగులను రైల్వే పరంగా ఆదుకోవాలని భారత వికలాంగుల హక్కుల వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి మాడవ వెంకట్రావు అన్నారు. బిట్రగుంట రైల్వే స్టేషన్‌లో వికలాంగుల అవసరార్థం స్థానిక సామాజిక కార్యకర్త టి ప్రేమ్ నాథ్, వికలాంగుల హక్కుల జిల్లా కార్యవర్గ సభ్యులు యు.రవి ఆధ్వర్యంలో వికలాంగుల సమావేశ కార్యక్రమం బిట్రగుంట రైల్వే స్టేషన్లో శనివారం నిర్వహించారు. స్థానిక సామాజిక కార్యకర్త ప్రేమ్‌నాథ్ సమకూర్చిన ట్రై సైకిళ్లు, వీల్ చైర్లు, దుప్పట్లను విజయవాడ రైల్వే సీనియర్ డిపిఒ బాల మురళీధర్ అందజేశారు. కార్యక్రమంలో బోగోలు మండల సిపిఎం కార్యదర్శి తుమ్మల వెంకయ్య, మండల సిఐటియు నాయకులు చల్ల నరహరి, మండల సిఐటియు ఉపాధ్యక్షుడు ఎస్.కె.అన్వర్ భాషా పాల్గొని బిట్రగుంట రైల్వే సమస్యలపై రైల్వే సీనియర్ డిపిఒకు వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అధికారి స్పందించి సానుకూలంగానే స్పందించారని తెలిపారు.

'ఉపాధి' పనిదినాలు కల్పించాలి

ప్రజాశక్తి-సీతారామపురం : మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కూలీలకు సుమారు 2 లక్షల 600 పని దినాలను కల్పించాలని డ్వామా ఎపిడి గాయత్రీ దేవి సిబ్బందిని ఆదేశించారు. శనివారం ఉపాధి హామీ కార్యాలయంలో సిబ్బందితో ఆమె సమావేశమై సిబ్బందికి ఫీల్డ్ అసిస్టెంట్లకి ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించారు.

ప్రజాసమస్యల పరిష్కారంలో వైసిపి విఫలం

ప్రజాశక్తి-కలిగిరి

సంక్షేమ పథకాల పేరిట తాత్కాలికంగా బటన్ నొక్కుడు ప్రక్రియ తప్ప క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలను వైసిపి విస్మరించిందని ఉదయగిరి మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకటరామారావు విమర్శలు చేశారు. శనివారం ఆయన ఉదయగిరి నియోజకవర్గంలోని కలిగిరి మండలం వీర్నకల్లు గ్రామ పంచాయతీ పరిధిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం చేపట్టారు. ముందుగా బొల్లినేని వెంకట రామారావు గ్రామంలోని పలు వీధుల్లో పర్యటించి రోడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి మౌళిక వసతులను క్షుణ్ణంగా పరిశీలన చేశారు. అనంతరం ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపుతూ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలకు పాల్బడుతున్నదని వివరించారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామీణ ప్రాంతాలలో ఒక్కరోడ్డు కూడా వేయలేదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో మారుమూల సైతం ఉన్న ప్రతి గ్రామాలలో సిమెంటు రోడ్లు వేశామని గతంలో వేసిన సిసి రోడ్లను బొల్లినేని రామారావు స్వయంగా ప్రజలకు చూపించారు. విలువైన స్థలాలు కబ్జాలు, ఇసుక దోపిడీలు, చారిత్రక కట్టడాల కూల్చివేతలు తప్ప వైసిపి ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో ఉద్దరించిందేమి లేదని ఎద్దేవా చేశారు. ఇందులో భాగంగా గత టిడిపి ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి, ప్రజాసంక్షేమ కార్యక్రమాలపై ముద్రించిన కరపత్రాల రూపేణా ప్రజలకు అందజేస్తూ వాటిలో పేర్కొనబడిన అంశాలను సమగ్రంగా చదువుతూ వివరించారు. వైసిపి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని స్పష్టంగా అర్థమవుతుందన్నారు. 2024లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్ర అభివృద్ధిలో విశేష అనుభవం గడించి ఉన్న టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడును తిరిగి ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటేనే ప్రజారంజకమైన పరిపాలన సాధ్యమని బొల్లినేని రామారావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, రాంబాబు, స్వర్ణ కొండయ్య, చంద్రమౌళి, తదితర నాయకులు, పాల్గొన్నారు.

యాజమాన్యంతో చర్చలు సఫలం

ప్రజాశక్తి -ఉలవపాడు

మండలంలోని కరేడు ర్యాంపులోని పిటిపి ఫ్యాక్టరీలో నూతన వేతన ఒప్పందం కోసం పిటిపి స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కార్మికులు సమస్యల పరిష్కారం కోసం గత నెల రోజుల నుంచి చేస్తున్న పోరాట ఫలితంగా శనివారం నిర్వహించిన చర్చలు సఫలమయ్యాయి. ఈ మేరకు జనరల్ బాడీ సమావేశం నిర్వహించి కార్మికుల ఆమోదంతో డిమాండ్ నోటీస్‌ను తయారు చేశారు. వేతన ఒప్పంద కాలం 2 సంవత్సరాలుగా నిర్వహించారు. 8గంటలకు రూ.341లు పెరిగింది. స్త్రీ కార్మికులకు 8 గంటల పనికి రూ.15లు చొప్పున పెరిగింది. దాంతో స్త్రీ కార్మికులకు రూ.298లు చొప్పున వేతనం ఇచ్చుటకు యాజమాన్యం అంగీకరించింది. ఈ చర్చలలో పిటిపి యాజమాన్యం తరపున జిసి వెంకటసుబ్బయ్య, జేవీఎస్ శర్మ, ఎస్ శివారెడ్డి, ఎస్‌డి జాఫర్, టి.కృష్ణమూర్తి పాల్గొనగా, పిటిపి స్టాఫ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) తరపున ఆ యూనియన్ గౌరవాధ్యక్షులు జీవీబీకుమార్, పిటిపి యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు చిమటా శ్రీనువాసులు, సవరం. శ్రీనువాసులు, కోశాధికారి గంజి. శ్రీను వాసులు, ఆఫీస్ బేరర్లు సిహెచ్ కోటేశ్వరరావు, ఆర్. సుబ్బరామయ్య, చిలకా. శ్రీనివాసులు, యు.వెంకటసుబ్బయ్య, కె.మహేష్ తదితరులు ఉన్నారు.

'పది' ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-మర్రిపాడు

యు.మహిమ (577)

మండలంలోని 12 పాఠశాలల్లో 360 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా, 322 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా 90 శాతం ఉత్తీర్ణత లభించింది. కదిరినాయుడుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని ఉప్పనూతల మహిమ 577 మార్కులతో మండలంలో మొదటి స్థానం సాధించింది. నందవరం మోడల్‌స్కూల్ విద్యార్థులు ఎం.మనస్విని, పి.ధనుష 572, 566 మార్కులతో మండల ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచారు. టిఎన్‌పేట ఉన్నత పాఠశాలలకు చెందిన గురుబాబు 550 మార్కులు, నందవరం ఉన్నత పాఠశాల విద్యార్థులు లక్ష్మీప్రసన్న 546 మార్కులు, మోబీనా 545 మార్కులు, చుంచులూరు ఉన్నత పాఠశాలకు చెందిన నవ్యశ్రీ 543 మార్కులు, కస్తూర్బా గాంధీ పాఠశాల చెందిన మహిత 541 మార్కులు, మర్రిపాడు ఉన్నత పాఠశాలకు చెందిన యోగేష్ 539మార్కులు, చిలకపాడు ఉన్నత పాఠశాలకు చెందిన మహేష్ 534 మార్కులతో తరువాతి స్థానాలలో నిలిచారు. చిలకపాడు ఉన్నత పాఠశాల 14 మందికి 14మంది ఉత్తీర్ణతతో నూరుశాతం ఉత్తీర్ణత సాధించింది. చుంచులూరు ఉన్నత పాఠశాలలో 28 మందికి గానూ 27 మంది, కదిరినాయుడుపల్లి ఉన్నత పాఠశాలలో 17 మందికి గానూ 16మంది, మర్రిపాడు ఉన్నత పాఠశాలలో 59 మంది గానూ 55మంది, పొంగూరు ఉన్నత పాఠశాలలో 15 మందికి గానూ 13మంది, నందవరం ఉన్నత పాఠశాలలో 39 మందికి గానూ 37మంది, పోలిరెడ్డి పల్లి ఉన్నత పాఠశాలలో 25 మంది గానూ 21మంది, టిఎన్ పేట ఉన్నత పాఠశాలలో 19 మందికి గానూ16 మంది, బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాలలో 11 మందికి గానూ 7 మంది, కంప సముద్రం ఉన్నత పాఠశాలలో 21 మందికి గానూ 12 మంది, నందవరం మోడల్ స్కూల్లో 78 మందికి గానూ 73 మంది, కస్తూర్బా గాంధీ పాఠశాలలో 34 మందికి గానూ 31 మంది ఉత్తీర్ణులైనట్లు మండల విద్యాశాఖ అధికారి మాలకొండ రావు తెలియజేశారు. ఉత్తీర్ణులైన విద్యార్థులకు, ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : శనివారం వెలువరించిన పదవ తరగతి ఫలితాలలో ఎఎస్‌పేట మండలంలోని జెడ్‌పిహెచ్‌ఎస్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఎఎస్‌పేట ఠాగూర్ పాఠశాలలో 37మంది విద్యార్థుల్లో 53మంది విద్యార్థులు పాసయ్యారు. కెజిబివి పాఠశాలలో 34 మంది విద్యార్థుల్లో 27 మంది విద్యార్థులు పాసయ్యారు. కావలి యడవల్లి జెడ్‌పిహెచ్ పాఠశాలలో 16 మంది విద్యార్థుల్లో 15 మంది విద్యార్థులు పాసయ్యారు. శ్రీకొలను జెడ్‌పి హెచ్ పాఠశాలలో 29 మంది విద్యార్థుల్లో 27 మంది విద్యార్థులు పాసయ్యారు. చిరమన జెడ్‌పిహెచ్ పాఠశాలలో 50మంది విద్యార్థుల్లో 31 మంది విద్యార్థులు పాసయ్యారు. ఎఎస్‌పేట జెడ్‌పిహెచ్ పాఠశాలలో 74 మంది విద్యార్థులలో 70మంది విద్యార్థులు పాసైనట్లు ఆయా పాఠశాల హెచ్‌ఎంలు తెలిపారు. జెడ్‌పిహెచ్ పాఠశాలకు చెందిన డి.లాస్య మండల ఫస్ట్‌గా 568 సాధించారు. మండలంలోని అన్ని పాఠశాలలో 90శాతం ఫలితాలు సాధించగా, చిరమన జెడ్‌పిహెచ్ పాఠశాలలో పాసైన శాతం తగ్గడం పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం : పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మండలం పరిధిలోని గౌతమి హైస్కూల్ మండల మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది కె.వి.కృష్ణ మనోహర్ 579 మార్కులు, అయ్యవారిపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌కి చెందిన సత్తెనపల్లి మౌనిక 570 మార్కులతో రెండో స్థానంలో, గౌతమి హైస్కూల్ కు చెందిన ఎస్ పవన్ కార్తీక్ 557 మార్కులతో మూడో స్థానంలో నిలిచారని ఎంఈఓ మస్తాన్ వలీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌతమి హైస్కూల్ నుంచి 42 మంది పరీక్షకు హాజరు కాగా 33 మంది పాసయ్యారని, సీతారామపురం హైస్కూల్‌లో 53 మంది పరీక్ష హాజరుకాగా 13 మంది పాసయ్యారని, అయ్యవారిపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ నుంచి 57 మంది పరీక్షలు హాజరుకాగా 31 మంది, ఓగురువాండ్లపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ నుంచి 20 మంది పరీక్షలు హాజరు కాగా 8 మంది, సీతారామపురం ఆదర్శ పాఠశాల నుంచి 49 మంది పరీక్షలు హాజరు కాగా 19 మంది, కస్తూర్బా గాంధీ బాలికల హైస్కూల్ నుంచి 23 మంది పరీక్షలకు హాజరు కాగా 12 మంది పాసయ్యారని తెలిపారు.

ప్రజాశక్తి-సీతారామపురం : పదవ తరగతి పరీక్ష ఫలితాలలో గౌతమి హైస్కూల్‌లో చదువుతున్న కూరాకు వెంకటకృష్ణ మనోహర్ 579 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచాడు. మండలంలోని గంధం వారి పల్లి గ్రామానికి చెందిన కురాకు శ్రీనివాసులు, రమాదేవిల కుమారుడే వెంకట కృష్ణ మనోహర్.తండ్రి బేలుదారి, తల్లి గృహిణి వారి కష్టాన్ని గమనించి చిన్నప్పటి నుంచి చదువుతూ, ఉపాధ్యాయుల సహకారంతో చదివి మండల స్థాయిలోని పదవ తరగతి ఫలితాలలో ప్రథమ స్థానం రావడం పట్ల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం సంతోషాన్ని వ్యక్తం చేశారు. గ్రామస్తులు, ఉపాధ్యాయులు పలువురు విద్యార్థిని అభినందించారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలో గత నెలలో జరిగిన 10వ తరగతి పరీక్షలకు సంబంధించి ఫలితాలను ప్రభుత్వం శనివారం విడుదల చేసింది. మండలంలో 90 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ సాహుద్దీన్ తెలిపారు. 8 ఉన్నత పాఠశాలల నుంచి 252 మంది పరీక్షలు రాయగా 226 మంది ఉత్తీర్ణత చెందినట్లు ఆయన తెలిపారు 583 మార్కులతో పెద్దిరెడ్డిపల్లికి చెందిన ఎస్.కె.నేహా ప్రతిభ చూపగా, 580 మార్కులతో తిమ్మారెడ్డిపల్లికి చెందిన ఎస్.కె కాజా సాదియా ప్రతిభ కనపరిచింది అలాగే 569 మార్కులతో తిమ్మారెడ్డిపల్లి పాఠశాలకు చెందిన ఎస్.కె.తిరుదోష్ తన ప్రతిభను కనబరిచింది. అలాగే కాకోళ్ల వారి పల్లి బిసి బాలుర వసతి గృహంలో 8మంది, వరికుంటపాడు బిసి బాలుర వసతి గృహంలో 17 మందిలో 15 మంది ఉత్తీర్ణత చెందినట్లు వార్డెన్ రమేష్ తెలిపారు.

ఆర్ . కీర్తన (574)

ప్రజాశక్తి-ఉదయగిరి : పదవ తరగతి ఉత్తీర్ణత ఫలితాలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రభంజన ఫలితాలు సాధించారని మండల విద్యాశాఖ అధికారి షేక్ మస్తాన్‌వలీ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 376 మంది విద్యార్థులకు గానూ 294 మంది 78శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ప్రయివేటు పాఠశాలల 55 మంది విద్యార్థులకు గానూ 53 మంది ఉత్తీర్ణత కాగా 96శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. మండలంలో 431 విద్యార్థులకు గానూ 347 మంది 80.5 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. అల్తూరి రామిరెడ్డి ప్రభుత్వ పాఠశాలల మొదటి స్థానంలో ఆర్. కీర్తన 574, ద్వితీయ స్థానంలో ఐ.విద్యాధనుశ్రీ 570, తృతీయ స్థానంలో ఎస్.కె అర్షియా 569పై మూడు స్థానాలు మార్కులు సాధించారని ప్రయివేటు పాఠశాలలో జి.లక్ష్మీ పూజిత 573, పి.రోషన్ తాజ్ 571 స్థానాలు సాధించారని పాసైన విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు. ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించారు.

స్నేహలత
(586 మార్కులు)

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి సత్తా చాటారు. మండలంలో 12 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. కరటంపాడు ఉన్నత పాఠశాలకు చెందిన స్నేహలత విద్యార్థిని 586 మార్కులతో మండల ప్రథమ స్థానం పొందింది. చెర్లో ఎడవల్లి ఉన్నత పాఠశాలకు చెందిన ఏవీ కార్తీక్ 580 మార్కులతో మండల ద్వితీయ స్థానాన్ని పొందారు. గురుకుల పాఠశాల విద్యార్థిని శ్రీలక్ష్మి 572 మార్కులు సాధించి విజయం సాధించారు. బాలికోన్నత పాఠశాలకు చెందిన రేణుక 566 మార్కులతో తృతీయ స్థానాన్ని పొందారు. మండలంలోని కరటంపాడు ఉన్నత పాఠశాలలో 59 మందికి గానూ 47 మంది ఉత్తీర్ణత సాధించారు. మహిమలూరు ఉన్నత పాఠశాలలో 34 మంది గానూ 24 మంది, మురగళ్ల ఉన్నత పాఠశాలలో 17 మందికి గానూ 11 మంది, బట్టేపాడు ఉన్నత పాఠశాలలో 23 మందికి గానూ13, అప్పారావు పాలెం ఉన్నత పాఠశాలలో 11 మందికి గానూ ఏడుగురు, ఆత్మకూరు వెస్ట్ ఉన్నత పాఠశాలలో 32 మందికి గానూ 16 మంది, ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 129 మందికి గానూ 103 మంది, ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 60 మందికి గానూ 38 మంది వీరారెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో 15 మందికి గానూ 10మంది, ఎల్ఆర్‌పల్లి ఉన్నత పాఠశాలలో 16 మందికి గానూ 15 మంది, వాసిలి ఉన్నత పాఠశాలలో 23 మంది గానూ 17 మంది, చెర్లో ఎడవల్లి ఉన్నత పాఠశాలలో 12 మందికి గానూ 8 మంది, ఎపిఆర్ బాలికల ఉన్నత పాఠశాలలో 72 మందికి గానూ 68 మంది ఉత్తీర్ణత సాధించారని పాఠశాలల హెచ్ఎంలు తెలిపారు.

విద్యార్థులకు వైస్ చైర్మన్ డాక్టర్ శ్రావణ్ కుమార్ అభినందనలు

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : ఆత్మకూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో 10వ తరగతిలో 500 పైగా 22 మంది విద్యార్థులు మార్కులు సాధించడంతో అభిరామ్ ఆసుపత్రి అధినేత, మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ కెవి శ్రావణ్ కుమార్ ఆ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాలకు వెళ్లి 500పైగా మార్కులు సాధించిన విద్యార్థినులను స్వయంగా అభినందించి స్వీట్లు తినిపించారు. విద్యార్థి జీవితంలో తొలి మెట్టు 10వ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించారని, మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వారిని ఆశీర్వదించారు.

మేధా స్కూల్లో టాపర్‌గా షేక్ సనా

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ఆత్మకూరు పట్టణంలోని జెఆర్‌పేటలో ఉన్న మేధా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదువుతున్న షేక్ సనా 587 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచిన సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తోట చిన్న వెంకటసుబ్బయ్య విద్యార్థినిని అభినందించారు. అలాగే 100శాతం ఫలితాలతో విద్యార్థులు అందరూ ఉత్తీర్ణత సాధించడంతో కృషి చేసిన ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

ప్రజాశక్తి-కలిగిరి : పదో తరగతి 2023 ఫలితాలలో కలిగిరి మోడల్ స్కూల్ విద్యార్థులు బొమ్మిశెట్టి హాసిని 579 మార్కులతో మండలంలో మొదటి స్థానంలో నిలువుగా 572 మార్కులతో ఎన్, జ్ఞానేశ్వర్ రెడ్డి 570 మార్కులతో సిహెచ్.మహాలక్ష్మి 570 మార్కులతో ఎం.మౌనిక మిక్కిలి ఫలితాలు సాధించారని ఎపి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఎ.శీను తెలియజేశారు. మొత్తం విద్యార్థులు 77 మంది పరీక్షలు రాయగా 64 మంది మొదటి తరగతిలోను 5 మంది రెండవ తరగతిలోనూ 3 మంది మూడో తరగతిలో ఉత్తీర్ణత సాధించగా ఐదుగురు విద్యార్థులు ఫెయిల్ అయినట్లు తెలిపారు. 500 మార్కులకు పైగా 21 మందికిపైగా వచ్చినట్లు ప్రిన్సిపాల్ ఎ.శీను తెలియజేశారు. మొత్తం ఉత్తీర్ణత 93శాతం వచ్చింది. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం అభినందించారు.

హేమంత్‌కుమార్ (578)

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలంలో 2023 సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షకు మొత్తం 333 మంది విద్యార్థులు హాజరవుగా వీరిలో 240 మంది, 70 శాతం ఉత్తీర్ణత సాధించారని అధికారులు తెలిపారు. వారిలో పాత బిట్రగుంట ప్రభుత్వ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పరసు హేమంత్ కుమార్ 578, అలహరి మన్మోహన్ శరత్ చంద్ర 577, అలహరి ప్రణీత 569, మండలంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారు సాధించారని, ఎంఇఒ జయంత్ బాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రయివేటు పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 154 విద్యార్థులు పరీక్షకు హాజరవగా వారిలో 135 మంది 88 శాతం ఉత్తీర్ణత సాధించారని, వీటిలో ఎం కె ఎస్ ప్రయివేట్ పాఠశాలల చదువుతున్న ఎం.సాయి నిహారికకు 566 మార్కులు ప్రయివేటు పాఠశాలలో మొదటి స్థానంలో ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అధ్యాపకులు విద్యార్థులతో ర్యాంకులను సాధిస్తున్నాయని, తల్లితండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారికి మంచి భవిష్యత్తును ఇవ్వాలన్నారు.

ప్రజాశక్తి-సంగంలోని పలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఫలితాలు విడుదలైన నేపథ్యంలో ప్రధానోపాధ్యాయులు కంప్యూటర్లలో తమ పాఠశాల విద్యార్థుల ఫలితాలను చూశారు. దీంతో పాఠశాలల వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఎంఇఒ జానకీరామ్ మాట్లాడుతూ సంగం మండలంలోని 8 ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు 65 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. మండలంలో 395 మందికి గానూ 256 మంది పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. అన్నారెడ్డి పాలెం జెడ్‌పి హైస్కూల్‌కి చెందిన కోటి భార్గవ్ అనే విద్యార్థి 583 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచారని తెలిపారు.

సంగంలోని వికాస్ పాఠశాలలో ఎం.లక్ష్మారెడ్డి విద్యార్థి 585 మార్కులు సాధించినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ హరిరెడ్డి పేర్కొన్నారు. తమ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు 54 మంది హాజరయ్యారు. వీరిలో 50మంది విద్యార్థులు పాసయ్యారని అని తెలిపారు. తమ పాఠశాలలో విద్యార్థుల పట్ల నిరంతరం ఉపాధ్యాయులు చదివిస్తున్నారన్నారు.

ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని విడవలూరు హైస్కూల్ సిహెచ్ విష్ణుశ్రీ 569 మార్కులు సాధించి మండల మొదటి స్థానం దక్కించుకుంది. చాలామంది విద్యార్థులు 500 పైబడి ప్రతి విద్యార్థి విద్యార్థులు మంచి పట్టుదలతో మార్కులు సాధించారని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో మంచి మార్కులు సాధించడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే వారి కన్న కలలు నెరవేర్చుకునే విధంగా గట్టి సంకల్పంతో చదవాలని ఆశీర్వదించారు. అత్యధిక మార్కులు సాధించడంతో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థి తల్లిదండ్రులు శుభాకాంక్షలు తెలిపారు.

'పది'లో మండల టాపర్ యల్లాయపాలెం విద్యార్థి

ప్రజాశక్తి-కొడవలూరు : పదో తరగతి ఫలితాల్లో మండలంలోని యల్లాయపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థి కే.జయచంద్ర 571 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. కొడవలూరు జెడ్‌పి ఉన్నత పాఠశాలకు చెందిన వినయ్ 552 మార్కులు సాధించి మండలంలో రెండో స్థానంలో నిలిచారు. ఈ ఇద్దరిని ఎంఇఒ జి.వసంతకుమారి ప్రత్యేకంగా అభినందించారు. మండలంలోని 7 ఉన్నత పాఠశాలల నుంచి 304 మంది విద్యార్థులు పది పరీక్షలు రాయగా, వీరిలో 182 మంది ఉత్తీర్ణత సాధించారు. మండలంలో 60 శాతం మంది పది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఎంఇఒ తెలిపారు. కొడవలూరు ఉన్నత పాఠశాలలో 83 శాతం, నార్తురాజుపాలెం హైస్కూల్లో 42 శాతం, యల్లాయపాలెం హైస్కూల్లో 57 శాతం, గండవరం హైస్కూల్లో 43 శాతం, కొత్త వంగల్లు హైస్కూల్లో 72, శాతం, రెడ్డిపాలెం హైస్కూల్లో 60శాతం, గిరిజన గురుకులంలో 72శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఎంఇఒ పేర్కొన్నారు.

మాదిగలను మోసం చేస్తున్న బిఎస్‌పి

ప్రజాశక్తి -కందుకూరు

షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ విషయంలో బిఎస్‌పి అధినేత మాయావతి స్పష్టమైన వైఖరి ప్రకటించాలని ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు డిమాండ్ చేశారు. శనివారం కందుకూరులోని మెడికల్ హాల్లో ఏర్పాటు చేసిన ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి, ఎంఇఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఉద్యోగులు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి బిక్షాలు, ఎంఆర్‌పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు జలదంగి నరసింగారావు, ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు వర్ల దేవదాసు, కాంతారావు, కత్తి ఐజక్, రమేష్, సిహెచ్ కోటేశ్వరరావు, రాజశేఖర్, నరేష్, శ్రీనివాస్, మహేష్, సుందరరావు పాల్గొన్నారు.

సకాలంలో పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-కొడవలూరు : గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన పనులు సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని జెడ్‌పి సిఇఒ బీ.చిరంజీవి సూచించారు. కొడవలూరు ఎంపిడిఒ కార్యాలయంలో శనివారం ఆయన సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. ఎంపిడిఒ పి.సుబ్రమణ్యం, ఇఒపిఆర్‌డి వి.నాగరాజు, తదతరులున్నారు.

ఎంఎల్‌ఎ నల్లపరెడ్డి ఆదర్శప్రాయుడు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

కోవూరు నియోజక వర్గ ఎంఎల్‌ఎ నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఎంఎల్ఎలందరికీ ఆదర్శ ప్రాయుడని వైసిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు గౌరీ పేర్కొన్నారు. శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇందుకూరుపేట మండలంలోని నాగరాజ్ తోపు గ్రామంలో ఎంఎల్‌ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డితో కలిసి ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా గడపగడపకు తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోవూరు ప్రజల గుండెల్లో ప్రసన్న శాశ్వతంగా నిలిచిపోతారని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఆయన ఆప్యాయతగా మాట్లాడుతుంటే తమ ఇంటి బిడ్డల్లాగా వారు ఆయనను ఆదరిస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు, కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మావులూరు శ్రీనివాసులు రెడ్డి. ఎపిఎల్‌డిఎ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్, గుణపాటి సురేష్ రెడ్డి, బట్టేపాటి నరేందర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింట్ **M/s. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి యిర్ల లక్ష్మయ్య పౌల్ట్రీ ఫారమ్,** రాళ్ళపాడు గ్రామం, లింగసముద్రం మండలం, ప్రకాశం జిల్లా ప్రస్తుతం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అను రిజిష్టర్ **ఫర్మ్ నెం. 128/2019, తేది: 24-04-2023** నుండి రద్దు అయినది. కావున ఎవరికైన అభ్యంతరములు ఉన్నయెడల తెలియపరచవలెను.

ఇట్లు
ఎన్. శీనయ్య, బి.ఎ., బి.ఎల్.,
అడ్వకేట్,
నెల్లూరు, సెల్: **99898 50670**

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE : KOVUR
O.S.No. 424 / 2022

Bank of Baroda, Branch office at Rebala, rep.by its Branch Manager, **Sri Putta Vinod Kumar** - Plaintiff
Vs
Vembadi Rajasekhar - Defendant

Notice to Defendant

Vembadi Rajasekhar, S/o **Somaiah,** R/o Rebala Village, Buchireddypalem Mandal, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే14-06-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

దామిశెట్టి సుభాషిణి, M.A., L.L.M., Ph.D.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.